# ముఖ్యమంత్రి కార్యాలయము

# తెలంగాణ ప్రభుత్వం

పత్రికా ప్రకటన–3 5, డిసెంబరు, 2014

మహబూబ్‌నగర్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం వంగూర్ మండలం తిప్పారెడ్డి పల్లికి చెందిన సర్పంచ్ అలివేలమ్మకు ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు రూ. 20 లక్షలు ఆర్థిక సహాయం అందించారు. గత అక్టోబర్ 23న దీపావళి రోజు అలివేలమ్మ భర్త తిరుపతయ్య హత్యకు గురయ్యారు. నిరుపేద కుటుంబం దిక్కులేనిది అయ్యింది. ఈ విషయాన్ని అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చారు. దీనికి స్పందించిన ముఖ్యమంత్రి కుటుంబాన్ని ఆదుకోవడానికి ముందుకు వచ్చారు. రూ. 20 లక్షల చెక్కును తిరుపతయ్య భార్య అలివేలమ్మకు శుక్రవారం సచివాలయంలో అందించారు.

---

సిపిఆర్ఓ టు సిఎం